

G.Rajesh B.E.,
Chief Editor

# INB టైమ్స్

తెలుగు దినపత్రిక
మేము సామాన్యుడు వైపు




Published from:TELANGANA | EDDITOR:G RAJESH | గురువారం 09 మే 2024 | Inbtimes.com | సంపుటి:2 సంచిక:280 పేజీలు:6

WWW.INBTVNEWS.COM | PUBLISHED FROM HYDERABAD,KHAMMAM,WARANGAL,MEDAK,MAHABUB NAGAR,NALAGONDA,KARIM NAGAR | Email:inbtimes@gmail.com




బుధవారం వేములవాడలో నిర్వహించిన జనసభలో ప్రసంగిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ. చిత్రంలో లోక్ సభ అభ్యర్థులు

## అవినీతిలో వారిది ఫెవికాల్ బంధం

వేములవాడ జన సభలో బిఆర్ఎస్, కాంగ్రెస్ పై ప్రధాని మోడీ విసుర్లు

- వేములవాడ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రధాని
- తెలంగాణ ప్రజల ఆశీర్వాదం కోసమే వచ్చానని వ్యాఖ్య
- రాజన్న దర్శనం తర్వాత సభ ప్రాంగణానికి రాక
- కాంగ్రెస్, బీఆర్ఎస్ లపై తీవ్ర విమర్శలు
- బండి గెలుపు ఎప్పుడో ఖరారైపోయిందని ధీమా
- 'ఆర్ఆర్ఆర్' వసూళ్లకంటే ఆర్ఆర్ ట్యాక్స్ వసూళ్లు మించిపోయాయి: మోడీ

2లో

తెలంగాణలో మార్పు తీసుకొస్తామంటూ గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ.. అవినీతిలో గత ప్రభుత్వాన్నే అనుసరిస్తోందని ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర విమర్శలు చేశారు. ఆర్ఆర్ఆర్ సినిమా వసూళ్లకంటే రాష్ట్రంలో 'ఆర్ఆర్' ట్యాక్స్ వసూళ్లే మించిపోయాయని ఆరోపించారు.

## నమ్మించి మోసం చేయడంలో దొందూ..దొందే

ఆర్మూర్ సభలో బిఆర్ఎస్, బిజెపిలపై నిప్పులు చెరిగిన సీఎం రేవంత్ రెడ్డి

- హర్యానా, పంజాబ్ రైతుల బాటలో నడవండి
- ఆ రాష్ట్రాల రైతులు ప్రధాని మోదీ మెడలు వంచి నల్లచట్టాలు రద్దు చేయించారన్న సీఎం
- ఎంపీగా పోటీ చేసినప్పుడు ఇచ్చిన హామీలను కవిత గెలిచాక మరిచారని ఆగ్రహం
- అర్వింద్ కూడా పసుపు బోర్డు అని చెప్పి మోసం చేశారని విమర్శ



పసుపు బోర్డు కోసం ఆర్మూర్ రైతులు హర్యానా, పంజాబ్ రైతుల బాటలో నడవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ఆర్మూర్‌లో నిర్వహించిన రోడ్డుషోలో సీఎం మాట్లాడుతూ... పంజాబ్, హర్యానా రైతులు ప్రధాని మోదీ మెడలు వంచి నల్లచట్టాలు రద్దు చేయించారన్నారు. నిజామాబాద్ ఎంపీగా పోటీ చేసినప్పుడు ఇచ్చిన హామీలను కవిత గెలిచాక మరిచారని విమర్శించారు.

2లో

## కాంగ్రెస్ రైతు పక్షపాత పార్టీ



2లో

- ఆగస్టు 15 లోపు రైతు రుణమాఫీ చేస్తాం
- రైతులు అధైర్య పడొద్దు
- ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

## కొత్తగూడెం అభివృద్ధి కావాలంటే బిజెపిని గెలిపించండి



- ఎయిర్ పోర్ట్ సహా భారీ పరిశ్రమలు తీసుకొస్తాం
- కాంగ్రెస్ చేతిలో మరోసారి మోసపోకండి
- బస్తర్ మహారాజ్ కమలచంద్ర భంజ్ దేవ్
- కట్టెల పొయ్యితో బాధపడుతున్న మహిళలకు బిజెపి ఉజ్వల పథకం కింద రాయితీ గ్యాస్
- బీజేపీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు

2లో

## ఈ ఐపీఎల్ సీజన్‌లో మరో అద్భుత రికార్డు!



2లో

- ఈ సీజన్‌లో కేవలం 13,079 బంతుల్లోనే వెయ్యి సిక్సులు
- అతి తక్కువ బంతుల్లో వెయ్యి సిక్సులు నమోదైన సీజన్‌గా సరికొత్త రికార్డు
- అంతకు మునుపు సీజన్‌లో 15,390 బంతుల్లో సిక్సుల రికార్డు
- 2022 ఐపీఎల్‌లో 16,269 బంతుల్లో 1000 సిక్సులు
- ఐపీఎల్ - 2024 సీజన్‌లో బ్యాటర్ల ధాటికి పరుగుల వరద పారుతోంది.

## మోదీది అరాచక పాలన



- బీజేపీ కి ఓటేస్తే మన పిల్లలకు భవిష్యత్తు ఉండదు
- ఏఎస్సార్ ఆత్మీయ సమ్మేళనంలో లరాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి
- రఘురాం రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపు

2లో

## బీఆర్ఎస్ కు బైబై.. చేతికి హాయ్.. హాయ్..



2లో

- బలరాం నాయక్ కు మద్దతుగా ఎంపీపీ,
- యాదగిరి రెడ్డి, సంజీవరెడ్డి..!
- ఒక్కొక్కరుగా కారు దిగుతున్న నాయకులు
- నేడు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా ఆలోచన..!?

INB టైమ్స్
గురువారం 09 మే 2024

# దొందు.. దొందే

మొదటి పేజీ తరువాయి



పసుపు బోర్డు కోసం ఆర్మూర్ రైతులు హర్యానా, పంజాబ్ రైతుల బాటలో నడవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ఆర్మూర్‌లో నిర్వహించిన రోడ్డుషోలో సీఎం మాట్లాడుతూ... పంజాబ్, హర్యానా రైతులు ప్రధాని మోదీ మెడలు వంచి నల్లచట్టాలు రద్దు చేయించారన్నారు. నిజామాబాద్ ఎంపీగా పోటీ చేసినప్పుడు ఇచ్చిన హామీలను కవిత గెలిచాక మరిచారని విమర్శించారు. ఆ తర్వాత అర్వింద్ కూడా పసుపు బోర్డు తెస్తానని చెప్పి మోసం చేశారని మండిపడ్డారు. 2019లో రాజ్‌నాథ్ సింగ్‌ను తీసుకువచ్చి పసుపుబోర్డుపై ప్రకటన చేయించారని, ఇప్పుడు మోదీని తీసుకువచ్చి అదే మాట చెప్పిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉత్తరాది రాష్ట్రాల్లోనూ ఇలాగే ఇచ్చిన హామీలను జాప్యం చేస్తారా? అని నిలదీశారు. జీవన్ రెడ్డిని ఎంపీగా గెలిపిస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తారని హామీ ఇచ్చారు. చక్కెర కర్మాగారం తెరిపించేందుకు ప్రభుత్వం కార్యాచరణ చేపట్టిందన్నారు. రూ.42 కోట్ల బకాయిలు చెల్లించేందుకు నిధులు విడుదల చేసినట్లు చెప్పారు.

# అవినీతిలో వారిది ఫెవికాల్ బంధం



మొదటి పేజీ తరువాయి

ప్రజలు తమ ఆగ్రహాన్ని ఓట్ల రూపంలో చూపెడుతున్నారని, ఇప్పటి వరకు జరిగిన మూడు దశల లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పరాభవమే ఎదురైందని చెప్పారు. మిగతా నాలుగు దశలలోనూ ఆ పార్టీకి ఓట్లు రాలవని చెప్పారు. బీజేపీ, ఎన్డీయే కూటమిని గెలిపించుకోవాలని ప్రజలు ఇప్పటికే నిర్ణయించుకున్నారని చెప్పారు. కరీంనగర్ లో బండి సంజయ్ గెలుపు ఖరారైందని చెప్పారు. ఈమేరకు బుధవారం వేములవాడలో బీజేపీ ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రచార సభలో ప్రధాని మోదీ ప్రసంగించారు. బుధవారం ఉదయమే వేములవాడ చేరుకున్న ప్రధాని.. ముందుగా రాజరాజేశ్వరుడిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు చేసి, కోడె మొక్కు చెల్లించుకున్నారు. అనంతరం సభా ప్రాంగణానికి చేరుకున్నారు. అప్పటికే అక్కడికి భారీగా వచ్చిన జనం ప్రధాని మోదీకి ఘన స్వాగతం పలికారు. మీ ఓటుతోనే భారత్ అభివృద్ధి..ప్రపంచంలోనే ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించడానికి గత సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీకి మీరు వేసిన ఓటే కారణమని మోదీ చెప్పారు. బీజేపీకి రెండు పర్యాయాలు మీరు ఇచ్చిన అవకాశం వల్లే ఇప్పుడు దేశం అభివృద్ధిలో పరుగులు పెడుతోందని వివరించారు. ఈ క్రమంలోనే మరోసారి మీ ఆశీర్వాదం కోరేందుకు ఇక్కడికి వచ్చానని చెప్పారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా అవతరిస్తే తమ కలలు సాకారమవుతాయని ప్రజలు భావించారు. కానీ, బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజాప్రయోజనాలను పక్కన పెట్టి సొంత ప్రయోజనాల కోసమే పనిచేసిందని ఆరోపించారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ చేసిన పని కూడా ఇదేనని విమర్శించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండూ కుటుంబ పార్టీలేనని, వాటికి కుటుంబ ప్రయోజనాలే ముఖ్యమని ఆరోపించారు. అవి రెండూ ఒకే నాణేనికి ఉన్న బొమ్మాబొరుసులాంటి వని చెప్పారు. బీజేపీ మాత్రమే దేశానికి తొలి ప్రాధాన్యం ఇస్తుందని వివరించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభావం మచ్చుకు కూడా కనిపించడంలేదని, కాంగ్రెస్ పార్టీ అడ్రసు కూడా ఈ ఎన్నికల్లో గల్లంతవుతుందని జోస్యం చెప్పారు.కాంగ్రెస్, బీఆర్ఎస్ లది ఫెవికాల్ బంధం..అవినీతి విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ ఒకటేనని, వాటి మధ్య ఫెవికాల్ బంధం ఉందని మోదీ విమర్శించారు. తెర ముందు ఒకరిపై మరొకరు అవినీతి ఆరోపణలు చేసుకుంటారు, తెరవెనుక మాత్రం సిండికేట్ గా మారతారని మండిపడ్డారు. అధికారంలోకి రాకముందు కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందంటూ ఆరోపణలు గుప్పించిన కాంగ్రెస్ పార్టీ.. అధికారంలోకి వచ్చిన తర్వాత కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతిపై దర్యాప్తు జరిపించడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# కొత్తగూడెం అభివృద్ధి కావాలంటే బిజెపిని గెలిపించండి

మొదటి పేజీ తరువాయి

ఐ ఎన్ బి టైమ్స్ కొత్తగూడెం మే 08: ప్రధాన మంత్రి మోడీ నాయకత్వంలో భారతదేశం వేగంగా అభివృద్ధి చెందుతుందని అందులో కొత్తగూడెం, ఖమ్మం ఉండాలంటే బిజెపి ఎంపీ ని గెలిపించాలని పలువురు వక్తలు కోరారు. భద్రాద్రి జిల్లా కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి బస్తర్ మహారాజు, కాకతీయ వంశ వారసుడు మహారాజా కమలచంద్ర భంజ్ దేవ్, బీజేపీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు, బిజెపి నాయకులు పూలమాలలు వేసి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఎంపీ అభ్యర్థి మధ్య మధ్యలో ప్రచార రథం దిగి దుకాణదారులను, ఇళ్లలోకు వెళ్లి ఓట్ల అభ్యర్థించారు. ఈ సందర్భంగా జరిగిన రోడ్ షోలో బస్తర్ మహారాజ్ కమలచంద్ర భంజ్ దేవ్ మాట్లాడారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో లోకల్ పార్టీలకు అవకాశం ఇచ్చారని ఈసారి బిజెపి కి ఇవ్వాలని కోరారు. నా మిత్రుడు వినోద్ రావు కోసం ప్రత్యేకంగా ఇక్కడికి వచ్చానని మీరు ఆశీర్వదించాలని కోరారు. ఆయనను గెలిపించిన తర్వాత రెండేళ్లలోపు అర్హులైన ప్రతి ఇంట్లో కేంద్ర ప్రభుత్వ స్కీమ్స్ మీ ఇంటికి అందజేస్తారని తెలియజేశారు. కట్టెల పొయ్యితో బాధపడుతున్న మహిళలకు బిజెపి ఉజ్వల పథకం కింద రాయితీ గ్యాస్ అందించారన్నారు. ఎన్నికల సమయంలో అబద్ధపు వాగ్దానాలతో ప్రచారం చేసిన కాంగ్రెస్ నాయకులను మా రాష్ట్రమైన ఛత్తీస్గఢ్లో ఒక్క ఓటు దెబ్బతో వారిని ఇంటికి పంపించారని అక్కడి ప్రజలను మెచ్చుకున్నారు. భారతదేశంలో ఎటువంటి సంక్షోభం వచ్చిన ప్రధాన మంత్రి మోడీ వెనక్కి తగ్గేది లేదని సరిహద్దుల్లో సైతం శత్రువులను గడ గడ లాడించారని, కరోనా సమయంలో ఆ పార్టీ ఈ పార్టీ లేదని కాంగ్రెస్ వారికి సైతం ఉచితంగా కరోనా కట్టడి వ్యాక్సిన్ అందించినట్లు గుర్తు చేశారు. నా పేరు కమల్ అని పోలింగ్ రోజున కమలం పువ్వు గుర్తు బటన్ నొక్కితే నన్ను ఆశీర్వదించినట్లేనని ఇది బిజెపి అభ్యర్థి తాండ్ర వినోద రావు గెలుపుకు దోహదపడుతుందన్నారులి బిజెపి ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద రావు మాట్లాడుతూ...కొత్తగూడెం ప్రజల్ని చూస్తుంటే 1000 ఏనుగుల బలం వస్తుందన్నారు. మనతోపాటు మన ప్రాంతాలు అభివృద్ధి జరగాలన్నారు. ప్రధానమంత్రి మోడీ ని అడిగి మంచి ఆసుపత్రి, ఐటీ హబ్, తెచ్చుకుందామన్నారు. కేటీపీఎస్ మూతపడుతుందని దాని పునర్ వైభవానికి కృషి చేస్తానని చెప్పారు. సింగరేణి కూడా విస్తరించాలన్నారు . ఎయిర్ పోర్ట్ తీసుకొచ్చి రవాణా సౌకర్యం మరింత మెరుగుపరుస్తానని తెలిపారు. దేశంలో సంక్షోభాలు, కరోనా సమస్య వచ్చిన ప్రధాని మోడీ ప్రజల మధ్యలో ఉండి పాలన చేశారని గుర్తు చేశారు. నా ఎన్నికల ప్రచారానికి వచ్చిన బస్తర్ మహారాజ్ కమలచంద్ర ఖమ్మం సమస్య ను వెంటనే ప్రధాన మంత్రి కార్యాలయం తో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేశారని చెప్పారు పార్టీ జిల్లా అధ్యక్షుడు రంగా కిరణ్ మాట్లాడుతూ మే 13వ తేదీన ఈవీఎం బ్యాలెట్ నాలుగో నెంబర్ కమలం పువ్వు గుర్తుపై ఓటు వేయాలని కొత్తగూడెం ప్రజలను విజ్ఞప్తి వేశారు.సీనియర్ రాజకీయ నాయకులు జి వి కే మనోహర్ మాట్లాడారు. బొగ్గు పరిశ్రమ రోజురోజుకు నిర్వీర్యం అవుతుందని, కేంద్ర ప్రభుత్వంతో దానిని రక్షించాలంటే బిజెపి ఎంపీ గెలవాలన్నారు. ఈ రోడ్ షోలో పార్టీ రాష్ట్ర, జిల్లా అధ్యక్షులు రంగా కిరణ్ బిజెపి సీనియర్ జి వి కే మనోహర్, మండల పట్టణ నాయకులు పాల్గొన్నారు.

# మోదీది అరాచక పాలన

మొదటి పేజీ తరువాయి

ఐ ఎన్ బి టైమ్స్ ఖమ్మం మే 08: కేంద్రంలో బీజేపీ ప్రభుత్వాన్ని నడిపిస్తున్న మోదీ అరాచక పాలన సాగిస్తున్నారని రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి విమర్శించారు. బుధవారం నగరంలోని శ్రీశ్రీ హోటల్ లో జరిగిన ఏఎస్ఆర్ వృక్షం ఇన్ఫ్రా డెవలపర్స్ ఆత్మీయ సమ్మేళనానికి కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డితో కలిసి హాజరై ప్రసంగించారు. ఈసారి కేంద్రంలో కాంగ్రెస్ వస్తే.. హిందువుల తాళిబొట్లు తీసి ముస్లింలకు ఇస్తారని దిగజారిన వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. కేవలం మత విద్వేషాలు రెచ్చగొడుతూ.. దుర్మార్గపు పాలన సాగిస్తున్నారని తెలిపారు. రాజ్యాంగం మారుస్తారంట..అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసే.. పరిపాలన దిక్సూచిగా నిలిచే భారత రాజ్యాంగాన్ని మార్చే కుట్ర బీజేపీ చేస్తోందని, సామాన్యుడు బతకలేని దుస్థితిని తీసుకురాబోతోందని అన్నారు. రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేసుకుందామని, ఇక్కడ మన రఘురాం రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుందామని అన్నారు. అందుకోసం ప్రతి ఒక్కరు హస్తం గుర్తుపై ఓటేసేలా విస్తృత ప్రచారం చేయాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ నేత దొడ్డ నగేష్ అధ్యక్షతన.. జరిగిన ఈ కార్యక్రమంలో.. మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, సీనియర్ నాయకులు మద్దినేని స్వర్ణకుమారి, టీపీసీసీ నేత మద్ది శ్రీనివాసరెడ్డి, వడ్డే బోయిన నరసింహారావు, ఏ ఎస్ ఆర్ వృక్షం ఇన్ఫ్రా డెవలపర్స్ చైర్మన్ ఆవుల సైదేశ్వర రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మానుకొండ రాధా కిషోర్, నాయకులు ఎండీ.ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ రైతు పక్షపాత పార్టీ




ఐ ఎన్ బి టైమ్స్ ఖమ్మం బ్యూరో మే 08:కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వమని రైతుల అధైర్య పడవద్దు అని ఆగస్టు 15 లోపు రైతు రుణమాఫీ చేస్తామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు భరోసాని ఇచ్చారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో బుధవారం కిసాన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో ఖమ్మం కాంగ్రెస్ పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామిరెడ్డితో కలిసి పాల్గొని మాట్లాడారు.. నిన్న మొన్న కురిసిన వర్షాలతో నష్టపోయిన రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేసే విధంగా అధికారులను ఆదేశించడం జరిగిందని తెలిపారు. ఇకపై రానున్న రోజుల్లో రైతుల పంటలకు ప్రభుత్వం ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లిస్తుందని, రాబోయే బడ్జెట్ సమావేశం తర్వాత రైతులకు ఇచ్చిన హామీ రైతు భరోసా కింద 15000 ఇస్తామని అన్నారు. అనంతరం ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి రామ సహాయం రఘురామిరెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ హయాంలోనే రైతులకు ఉపయోగపడే ఎన్నో బహుళార్థ సాధక ప్రాజెక్టులను నిర్మించడం జరిగిందని ఉచిత విద్యుత్ కరెంటు ఎన్నో సంక్షేమ పథకాలను రైతులకు అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని గుర్తు చేశారు. కేంద్రంలో కూడా కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపి ఖమ్మం పార్లమెంటు స్థానాన్ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాల్ల దుర్గాప్రసాద్ మాట్లాడుతూ... రాష్ట్రంలో అధికారం వచ్చిన కొద్ది రోజుల్లోనే ఇచ్చిన హామీలను అమలుపరిచే బాధ్యత తీసుకొన్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ అని అన్నారు. రాజకీయపరంగా ఖమ్మం జిల్లా ఎంతో చైతన్యవంతమైన జిల్లా అని అన్నారు. ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామ సహాయం రఘురామిరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించి ఖమ్మం కాంగ్రెస్ కంచుకోట అని మరో మారు నిరూపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా కిసాన్ కాంగ్రెస్ అద్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్ అద్యక్షతన ఖమ్మం పార్లమెంటరీ అభ్యర్థి రామసాహాయం రఘురామిరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ నేడు జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా కిసాన్ కాంగ్రెస్ ఆత్మీయ సమ్మేళనం జరిగినది.ఈ కార్యక్రమంలో వీరితో పాటు నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు మహ్మద్ జావేద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మెన్ రాయల నాగేశ్వరరావు, పపి సి సి సభ్యులు జిల్లా ఓ బి సి సెల్ అద్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, మాజి ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, మాజి జిల్లా రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు నల్లమల వేంకటేశ్వర్లు, రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దాసరి దానియేలు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా కాంగ్రెస్ నాయకురాలు మద్దినేని స్వర్ణకుమారి, రాష్ట్ర ఓ బి సి సెల్ ఉపాధ్యక్షులు వడ్డెబోయిన నరసింహారావు,మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, రావూరి సైదుబాబు, మాజి మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు పోరిక లక్ష్మీ భాయి, గుత్తా ద్రౌపది, బాణోత్ వినోద, మందపల్లి నాగమణి, జిల్లా కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొంట్టేముక్కల నాగేశ్వరరావు, కోటేరు నర్సిరెడ్డి , జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన జిల్లా కిసాన్ కాంగ్రెస్ కార్యవర్గం,మండల కిసాన్ కాంగ్రెస్ అద్యక్షులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# ఈ ఐపీఎల్ సీజన్‌లో మరో అద్భుత రికార్డు!

మొదటి పేజీ తరువాయి

ఇప్పటివరకూ వివిధ టీమ్స్ 8 మార్లు 250 పైచిలుకు స్కోర్లు సాధించాయి. ఈ క్రమంలోనే న్నినటి ఎస్ఆర్‌హెచ్ వర్సెస్ ఎల్ఎస్‌జీ మ్యాచ్‌లో మరో అద్భుత రికార్డు ఉనికిలోకి వచ్చింది. ఐపీఎల్ చరిత్రలో మునుపెన్నడూ చూడని విధంగా ఈ సీజన్‌లో అత్యంత తక్కువ బంతుల్లో 1000 సిక్సులు నమోదయ్యాయి. కేవలం 13,079 బంతుల్లో బ్యాటర్లు ఈ ఫీట్ సాధించారు. అంతకుముందు సీజన్‌లో బ్యాటర్లు 15,390 బంతుల్లో ఈ ఫీట్ సాధించగా 2022 ఐపీఎల్‌లో 16,269 బంతుల్లో వెయ్యి సిక్సులు బాదారు. మరో విశేషమేంటంటే..ఈ సీజన్‌లోనే పవర్ ప్లేలో అత్యధిక సిక్సులు నమోదయ్యాయి. సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు చెందిన అభిషేక్ శర్మ ఐపీఎల్ 2024లో పవర్‌ప్లేలో ఏకంగా 23 సిక్సులు బాదాడు. ఇదే టీంకు చెందిన ట్రావిస్ హెడ్ ఈ సీజన్‌లోనే 23 సిక్సులు కొట్టాడు. ఇక ఐపీఎల్ 2008 పవర్‌ప్లేలో సనత్ జయసూర్య (ముంబై ఇండియన్స్) 22 సిక్సులు సాధించాడు. మరోవైపు, నిన్నటి మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ లక్నో జైంట్స్‌ను మట్టి కరిపించింది. అద్భుత బౌలింగ్‌తో ఎస్ఆర్‌హెచ్ బౌలర్లు లక్నో జైంట్స్‌ను కేవలం 165 పరుగులకే కట్టడి చేశారు. పిచ్ బ్యాటర్లకు అనుకూలంగా లేకపోవడంతో అనేక మంది తడబడ్డారు. అయితే, ఆయోష్ బదోనీ, నికోలస్ పూరన్ రాణించడంతో లక్నో జెయింట్స్ ఎస్ఆర్‌హెచ్‌కు గౌరవప్రదమైన లక్ష్యాన్ని నిర్దేశించగలిగింది.

## ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా చూడాలి.. ఎస్సై కె. వెంకట నారాయణ రెడ్డి



ఐ ఎన్ బి టైమ్స్ రెంటచింతల మే 08:రెంటచింతల లోని స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్సై కెవి నారాయణరెడ్డి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఆయన మాట్లాడుతూ మండలం లోని పోలింగ్ బూత్ ల దగ్గర నిఘా కెమెరాలు ఏర్పాటు చేసి నిఘా పెంచామన్నారు.పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రాల నుండి వంద మీటర్లు వరకు ఉన్న ఇళ్ళలలో భయటి వ్యక్తులు ఉండ కూడదన్నారు,పోలింగ్ కేంద్రం దగ్గర 300 మీటర్లు వరకు గృహ,ఇతర నిర్మాణ పనుల నిమిత్తం ఏమైనా రాళ్ళు , ఇనుప సువ్వలు, కర్రలు వుంటే వాటిని వెంటనే తొలగించాలని హెచ్చరించారు.ఎన్నికలలో ఏటువంటి మద్యం, డబ్బులు, ఓటర్లను ప్రలోభపరిచే ఏ వస్తువులైన పంచుతూ ఉంటే పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని తెలిపారు. వారు చెప్పిన విషయం గోప్యంగా ఉంచుతామన్నారు,గొడవలకు దిగే వారిపై పూర్తి నిఘా పెట్టామని ఏ చిన్న గొడవ జరిగిన వెంటనే ఎదుటి వ్యక్తులు వెళ్లి ఆ వ్యక్తులను కొట్టి కేసులలో ఇరుక్కోకుండా పోలీస్ వారికి తెలియ చేస్తే మేము తప్పు చేసిన వారి పైన తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ రెంటచింతల ఎస్.ఐ -9440900883

## పల్నాడు జిల్లా దుర్గి మండలంలో బాంబుల కలకలం



ఐ ఎన్ బి టైమ్స్ దుర్గి ప్రతినిధి మే 08 :పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం,దుర్గి మండలంలోని జంగమహేశ్వరపాడు గ్రామంలో బాంబుల కలకలం రేగింది.కొత్తగా నిర్మాణంలో ఉన్న ఓ ఇంట్లో పదిహేడు నాటుబాంబులు, మూడు వేట కొడవల్లు, మూడు బరిసెలు,ఒక చిప్ప గొడ్డలి,ఇనుప రాడ్లను,ఎస్ఐ కోటయ్య ఆధీనంలో బాంబు స్క్వాడ్ సహాయం తో బాంబులను స్వాధీనం చేసుకొని విచారిస్తున్నారు. ఎన్నికల నేపథ్యంలో ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

## హెూమ్ ఓటింగ్ పరిశీలనలో పాల్గొన్న అధికారులు



ఐ ఎన్ బి టైమ్స్ మాచర్ల ప్రతినిధి మే 08 : పల్నాడు జిల్లా,మాచర్ల నియోజకవర్గ పరిధిలో హెూం ఓటింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. తొలి రోజు నియోజకవర్గంలోని జమ్మలమడక గ్రామంలో ఓటు వేసిన 85 సంవత్సరాల వృద్ధురాలి హెూమ్ ఓటింగ్ ప్రక్రియను రిటర్నింగ్ అధికారి జేసి శ్యాంప్రసాద్ పరిశీలించారు. అనంతరం రెంటచింతల మండలం మల్లవరం గ్రామంలో జరిగిన హెూమ్ ఓటింగ్ ప్రక్రియలో సాధారణ ఎన్నికల పరిశీలకులు బూరె సర్వేశ్వర్ నరేంద్ర తో పాటు మాచర్ల రిటర్నింగ్ అధికారి జాయింట్ కలెక్టర్ శ్యాంప్రసాద్ తో కలిసి హెూమ్ ఓటింగ్ ప్రక్రియను స్వయంగా పరిశీలించారు.

## జోరు వానలో కూడా సాగిన కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి ఎన్నికల ప్రచారం...ఆకాశాన్ని అంటిన సంబరాలు..



ఐ ఎన్ బి టైమ్స్ రెంటచింతల మే 08: మండల కేంద్రమైన రెంటచింతల,రెంటాల గ్రామంలో మంగళవారం నాడు తెలుగుదేశం,జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు.రేగులమాన్యం కాలనీలో దేవాలయంలో ప్రత్యేక పూజ లో పాల్గొని రెంటచింతల గ్రామంలో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. అనంతరం రెంటాల గ్రామంలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు.గ్రామస్తులు తీన్మార్ డప్పులతో, మంగళ హారతుల నడుమ ఊరేగింపుగా గ్రామంలోకి సాదరంగా ఆహ్వానించారు. ప్రచారంలో భాగంగా కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాబోతుందని యువతకు ఉద్యోగ కల్పనే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ అధినాయకుడు చంద్రబాబు నాయుడు మొదటి సంతకం పెట్టబోతున్నట్లు తెలిపారు.సూపర్ సిక్స్ పథకాల ద్వారా ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. కొద్ది రోజుల్లో జరగబోవు ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ నీ అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని ప్రజలను ఆకాంక్షించారు. జోరు వానలో కూడా కార్యకర్తలు నాయకులు తోడుగా ఉండి ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆరు గ్యారెంటీ లతో కూడిన కరపత్రాలను ప్రతి ఇంటికి పంపిణీ చేసి వివరించారు.తమ అధినాయకుడు గ్రామం లోకి అడుగుపెడుతున్న సందర్భంగా రెంటాల గ్రామస్తులు పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చుకుంటూ సంబరాలు చేసుకున్నారు . ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షుడు చపారపు అబ్బిరెడ్డి,వైస్ ఎంపీపీ గొంటు సుమంత్ రెడ్డి, మాజీ పీహెచ్సీ చైర్మన్ బోడపాటి రామకృష్ణ, టౌన్ అధ్యక్షుడు మూలి రాజారెడ్డి,నారాయణ పురం శ్రీనివాసరావు, కాయితి రవి కృష్ణారెడ్డి, పల్లెర్ల లక్ష్మారెడ్డి,సర్వారెడ్డి,చేరెడ్డి కృష్ణారెడ్డి,వెంకట్రామిరెడ్డి,పేరం సీతమ్మ,మద్దిగపు రమణారెడ్డి, గొంటు నర్సిరెడ్డి, పంగులూరి పూర్ణయ్య తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మిట్టగుడి పాడు గ్రామంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ



ఐ ఎన్ బి టైమ్స్ రెంటచింతల మే 08:మండల కేంద్రమైన రెంటచింతల లోని మిట్టగుడిపాడు గ్రామంలో బుధవారం సాయంత్రం ఓ మహిళ పట్ల అసభ్యకరంగా మాట్లాడారని ఆరోపణలపై బిసి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులు ఘర్షణ పడ్డారు. ఇరువర్గాలు రాళ్లతో దాడులు చేసుకోవటంతో ఏడుగురికి గాయాలైన సంఘటన చోటుచేసుకుంది. వివాదాన్ని సర్దుమణిగించే ప్రయత్నం చేసిన ఓర్సు కృష్ణ,చంద్రశేఖర్లకు రెండు వర్గాలకు చెందిన తిరుమలకొండ వెంకటేశ్వర్లు, తిరుమల కొండ మాధవరావు,డేరంగులు వెంకటనారాయణ, డేరంగుల కంచయ్య,డేరంగుల నాగరాజులకు గాయాలైనాయి.వీరిని వెంటనే స్థానికులు రెంటచింతల ప్రవేట్ వైద్యశాలలో చేర్పించారు. ఘటనా స్థలాన్ని ఎస్సై కెవి నారాయణరెడ్డి సందర్శించారు. కేసు పరిశీలిస్తున్నట్లు తెలిపారు.

## స్కిల్ డెవలప్ సెంటర్ ఆన్ సేఫ్టీ ని ప్రారంభించిన పోర్టు చైర్మన్






ఐ ఎన్ బి టైమ్స్ విశాఖపట్నం మే 08 : నగర పోలీసు కమిషనరేట్ నందు విశాఖపట్నం పోర్టు ట్రస్ట్ వారు సి.ఎస్.ఆర్ నిధుల క్రింద విడుదల చేసిన ఆర్ధిక నిధులతో నూతనముగా ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్ సెంటర్ ఆన్ సేఫ్టీ (సైబర్ ఇన్వెస్టిగేషన్ ల్యాబ్)ను అడిషనల్ డి.జి.పి, కమీషనర్ ఆఫ్ పోలీస్ %ఌ% అడిషనల్ జిల్లా మేజిస్ట్రేట్ .ఏ.రవి శంకర్, ఐ.పీ.ఎస్., సమక్షంలో ప్రారంభించిన విశాఖపట్నం పోర్టు ట్రస్ట్ చైర్మన్ .ఎం.అంగముతూ, ఐ.ఏ.ఎస్.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన విశాఖపట్నం పోర్టు ట్రస్ట్ చైర్మన్ . ఎం.అంగముతూ, ఐ.ఏ.ఎస్., , సిపి , జాయింట్ సిపి , క్రైం డిసిపి , గౌతమీ షాలి,ఐ.పి.ఎస్., అటాచ్ టూ సీపీ, ఐ.పి.ఎస్ ట్రైనీలు అటాచ్ టూ సీపీ ఇతర నగర పోలీసు ఉన్నతాధికారుల సమక్షంలో రిబ్బను కత్తిరించి ప్రారంభించడం జరిగినది. ఈ సందర్భముగా సీపీ పోర్టు చైర్మన్ కి నగర పోలీసు శాఖ అత్యాధునిక సాంకేతికతను వినియోగిస్తూ నగర శాంతి భద్రతలు పర్యవేక్షిస్తున్న తీరును ప్రత్యక్షముగా చూపిస్తూ నగర పోలీసు శాఖ నందు సీపీ అధ్వర్యంలో ఏర్పాటు చేసి విజయవంతముగా నిర్వహిస్తున్న ఎగైల్ ఆప్ వినియోగం, తక్షణం సంఘటన జరిగిన ప్రాంతంలో అందుబాటులో ఉండే పోలీసులకు వెంటనే నోటిఫికేషన్ ద్వారా వివరాలు తెలియజేసి సదరు ప్రాంతానికి సత్వరం చేరుకునే విధానాన్ని ప్రత్యక్షముగా చూపించారు, సీపీ ఆదేశాలతో నూతనముగా ఏర్పాటు చేసిన బాడీ వార్న్ కెమెరాల మానిటరింగ్ విధానం వివరించి స్వయముగా కంట్రోల్ రూం నుండి నగరంలోని అవసరమైన ప్రాంతాల వద్ద బాడీ కెమెరాలు వినియోగిస్తూ రియల్ టైమ్ మానిటరింగ్ చేస్తున్న విధానం చూపించారు, దివ్యాంగుల కోసం ప్రత్యేకముగా ఏర్పాటు చేసిన డి.డి.ఎస్(దిశా దివ్యాంగ్ సురక్ష) హెల్ప్ లైన్ నూ అది దివ్యాంగుల సమస్యలను పరిష్కరిస్తున్న విధానాన్ని వివరించారు, కమాండ్ కంట్రోల్ రూం నుండి ముఖ్య ప్రాంతాలను పర్యవేక్షిస్తున్న తీరును చూపించారు.అనంతరం కమిషనరేట్ నందు గల సమావేశమందిరంలో జాయింట్ సిపి మాట్లాడుతూ పోర్టు చైర్మన్ సి.ఎస్.ఆర్ నిధుల క్రింద నగర పోలీసు శాఖకు నిధులు మంజూరు చేయడం ఎంతో గొప్ప విషయమని, సైబర్ క్రిమినల్స్ విభిన్న మార్గాలలో సైబర్ క్రైం మోసాలకు పాల్పడుతున్నారని, వాటికి అడ్డుకట్ట వేయడానికి పోలీసు శాఖకు అత్యాధునిక సాంకేతిక అవసరం గుర్తించి, ఈ ల్యాబ్ ఏర్పాటు చేయడం జరిగిందని, సాంకేతికంగా అభివృద్ధి చెందుతున్న విశాఖ మహా నగరానికి ఈ సైబర్ ల్యాబ్ అవసరం ఎంతో ఉందని, సైబర్ క్రిమినల్స్ ను పట్టుకోవడానికి, సైబర్ మోసాల కారణముగా పోగ్గొట్టుకున్న నగదును తిరిగి రికవరీ చేయడానికి ఈ ల్యాబ్ ఎంతో ఉపయోగపడుతుందని, సైబర్ క్రైమ్ మరియూ సెక్యూరిటీపై పూర్తి అవగాహన కలిగి ఉన్న పోర్టు చైర్మన్ గారు నగర పోలీసు శాఖకు ఇవి అందించడం, నగర పోలీసు శాఖ తో పాటుగా నగర ప్రజలకు పూర్తిగా ఉపయోగం పడుతుందని , సి.ఎస్.ఆర్ నిధుల క్రింద నగర పోలీసు శాఖకు నిధులు మంజూరు చేసిన.ఎం.అంగముతూ, ఐ.ఏ.ఎస్.,కి మరోమారు ఈ సందర్భముగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## హెూరెత్తించిన వెలగపూడి ఎన్నికల ప్రచారం



ఐ ఎన్ బి టైమ్స్ విశాఖపట్నం మే 08: విశాఖ తూర్పు నియోజకవర్గ టీడీపీ సీనియర్ నాయకులు, ఉపకార్ చారిటబుల్ ట్రస్టు అధినేత, సినీ నిర్మాత కంచర్ల అచ్యుతరావు ఆధ్వర్యంలో కూటిమి ఎమ్మెల్యే అభ్యర్థి వెలగపూడి రామకృష్ణబాబుకు సంబంధించి ఎన్నికల ప్రచారాన్ని బుధవారం నిర్వహించారు. నగరంలోని ఆరిలోవ 12, 13 వార్డుల్లోని నెహ్రూ నగర్,అరికోవ కొలని, జె ఆర్ ఎమ్ బ్లాక్ పరిసర ప్రాంతాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి వెలగపూడి రామకృష్ణబాబుతో కలసి అచ్యుతరావు పలు ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అచ్యుతరావు అభిమానులు, స్థానిక ప్రజలు వెలగపూడికి మహిళలు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు అడుగుడుగునా బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా వెలగపూడి రామకృష్ణ బాబు మాట్లాడుతూ విశాఖ తూర్పు నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి చేసేందుకు ప్రజలంతా మరోసారి తనకు అవకాశం కల్పించాలని కోరారు. అనంతరం ఉపకార్ చారిట్‌బుట్ ట్రస్టు అధినేత కంచర్ల అచ్యుతరావు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం హయంలో పేదలకు ఎటువంటి మేలు జరగలేదున్నారు. అమ్మవడి పేరుతో పేదలను, విద్యార్థుల తల్లిదండ్రులను సిఎం జగన్‌మోహన్‌రెడ్డి మోసం చేశారన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే మహిళలకు ప్రతి నెల రూ.1500తో పాటు, ఇంటిలో ఎంత మంది విద్యార్థులున్నా వారికి ఏడాదికి రూ.15వేలు అందిస్తామన్నారు.అలాగే మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యంతో పాటు ఎన్నో సంక్షేమ పథకాలు చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టారన్నారు. చంద్రబాబు హయంలోనే పేదలకు పూర్తిస్థాయిలో సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. ఈ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ, ఎస్సి కార్పొరేషన్ కార్యదర్శి పారిపల్లి రామారావు, ఉపకార చారిటబుల్ ట్రస్ట్ ఇంచార్జి సుదీర్, నెహ్రూ నగర్ అధ్యక్షుడు పొట్టి అప్పారావు, ఎర్ని దుర్గ నగర్ ప్రెసిడెంట్ ,లీల సుందర్ నగర్ ప్రెసిడెంట్ సన్యాసిరావు ,ఉపకార్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులతో పాటు,శివాలయం కమిటీ మెంబర్ బాషా, టీడీపీ నేతలు గాడి సత్యం, యువనేత చిన్న, 13వార్డు రాజు ఉమ్మడి పార్టీ నేతలు పాల్గొన్నారు.

## ఎన్నికల విధుల్లో భాగంగా ఐపీఎస్ లకు అవగాహన సదస్సు నిర్వహించిన అనకాపల్లి ఎస్పీ




ఐ ఎన్ బి టైమ్స్ అనకాపల్లి మే 8:శిక్షణ పొందుతున్న ట్రైనీ ఐపీఎస్ అధికారులు సార్వత్రిక ఎన్నికల బందోబస్తు విధులు, భద్రత ఏర్పాట్లు, ఎన్నికల నియమావళి తదితర అంశాలపై అవగాహన ఉండేందుకు జిల్లాకు విచ్చేశారు.అనకాపల్లి జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ ఐపీఎస్ మరియు అదనపు ఎస్పీ బి.విజయభాస్కర్ లు నేషనల్ పోలీస్ అకాడమీ చెందిన 9 మంది ట్రైనీ ఐపీఎస్ ఇతర అధికారులైన అర్జున్ గుప్తా, అర్పిత్ ఆర్ పారేక్, శుభాన్సు కత్యార్, హర్షిత్ గోయల్, హుస్సేన్ లిరార్, జతిన్ జైన్, గౌతమ్ వివేకానందన్, పెమ తిన్లే మరియు వైభవ్ రావత్ లకు జిల్లాలో జరుగుతున్న ఎలక్షన్ ప్రక్రియ గూర్చి అవగాహన కల్పించారు. వీరు తేదీ.08.నుండి 13.వరకు అనకాపల్లి జిల్లా పరిధిలో జరిగే ఎన్నికల ప్రక్రియ గురించి తెలుసుకుంటారు. ఈ సందర్భంగా ఎలక్షన్ సెల్ మరియు పోలీస్ కంట్రోల్ రూమ్ సందర్శించడం జరిగింది.సార్వత్రిక ఎన్నికల బందోబస్తు విధులు, భద్రత ఏర్పాట్లు, ఎన్నికల నియమావళి తదితర అంశాలపై అవగాహన, శిక్షణ పొందేందుకు ట్రైనీ ఐపీఎస్ అధికారులు అనకాపల్లి జిల్లాకు వచ్చారు. జిల్లాలో సార్వత్రిక ఎన్నికల్లో బందోబస్తు విధులలో భాగంగా నియోజకవర్గంలోని స్థానిక పోలీసులు, పారా మిలటరీ దళాలతో కవాతు నిర్వహించడం, సెక్టర్ మొబైల్, ఫ్లయింగ్ స్క్వాడ్ మరియు నిఘా బృందాలతో పని చేయడం, కంట్రోల్ రూమ్, చెక్ పోస్ట్ లను, పోలింగ్ బూత్, కౌంటింగ్ సెంటర్, ఈవీఎం నిల్వ కేంద్రాలను సందర్శించడం మరియు ఎన్నికల అబ్జర్వర్, వ్యయపరిశీలక అధికారులతో సమావేశం అవుతారు.మొత్తం ఎన్నికల ప్రక్రియలో పోలింగ్ రోజు జరిగే వివిధ బందోబస్తు ఏర్పాట్లను గమనించి, నేర్చుకునేలా చేయడం, బలగాల సమీకరణ మరియు మోహరింపు, భద్రత సమస్యలను పరిష్కరించడం మరియు సివిల్ మరియు పోలీస్ పరిపాలన సమర్థవంతంగా నిర్వహించడం వంటి విషయాల్లో శిక్షణలో ట్రైనీ ఐపిఎస్ అధికారులు పాల్గొంటారు.

## వలస నాయకులను నమ్ముకుంటే భవిష్యత్తు అంధకారం.



ఐ ఎన్ బి టైమ్స్ విశాఖ పెందుర్తి మే 08: స్థానిక నాయకులను నమ్ముకుంటే కష్టానికి సుఖానికి మంచికి చెడుకు అన్నింటికీ మీకు అండగా ఉంటామని,వలస నాయకులను నమ్ముకుంటే మన భవిష్యత్తు అంధకారంలోకి వెళ్లిపోతుందని వైఎస్ఆర్సిపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నం రెడ్డి అదిప్ రాజ్ అన్నారు. పెందుర్తి పాత ఊరు రామాలయం వద్ద ఎన్నికల ప్రచారం లో భాగంగా ఆయన ఈ ప్రాంతానికి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయనకు స్థానికులు ఘన స్వాగతం పలుకుతూ బ్రహ్మరథం పట్టారు. పెందుర్తి రామాలయం వద్ద ఆడపడుచులు హారతి ఇచ్చి దీవించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ స్థానికంగా మీ కష్టసుఖాలు తెలిసి ఉన్న నాయకులకు టిడిపి పార్టీ సీటు ఇవ్వకుండా జనసేన తరఫునుంచి వలస నాయకులకు ఇచ్చిందని వారు గెలిచిన తర్వాత అడ్రస్ లేకుండా పోతారని ఏది అవసరము వచ్చిన ఎవరిని కలవాలో ఇక తెలియక ప్రజలు ఇబ్బంది పడతారని తెలిపారు. గత ఐదేళ్లుగా జగనన్న ప్రభుత్వం ఇచ్చిన పథకాలను దృష్టిలో పెట్టుకొని తనకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మీ అందరి దీవెనలు కావాలని ఆయన కోరారు .ఈ కార్యక్రమంలో పెందుర్తి వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

## మీ బిడ్డ.. మీ బిడ్డ అన్నది ఆస్తులు లాక్కోడానికా!? వైసీపీ ని చిత్తుగా ఓడించండి



ఐ ఎన్ బి టైమ్స్ విశాఖపట్నం, మే 08: మీ బిడ్డని.. మీ బిడ్డని.. అన్నది ప్రజల ఆస్తులను దోచుకోవడానికా అని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని భీమిలి అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు సూటిగా ప్రశ్నించారు. భీమిలి మండలం సింగన్నబంద, నారాయణరాజు పేట, లక్ష్మీపురం, కృష్ణంరాజుపేటల్లో బుధవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆస్తి హక్కుదారులకు జెరాక్స్ కాపీలిచ్చి, ఒరిజినల్ ఆస్తి పత్రాలు తన దగ్గర ఉంచుకోవడాన్ని ప్రజలు ఏరకంగా అర్థం చేసుకోవాలన్నారు. ప్రభుత్వమిచ్చే స్థిరాస్తి జెరాక్స్ కాపీలతో నాలుక గీసుకోవాలా అని మండిపడ్డారు. జెరాక్స్ కాపీలు సమర్పిస్తే బ్యాంకులు రుణాలిస్తాయా అని నిలదీశారు. సామాన్య ప్రజానీకం గుండెల్లో రైళ్లు పరిగెట్టిస్తున్న ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను జగన్మోహన్ రెడ్డి సమర్థించడాన్ని గంటా తప్పు పట్టారు. ఎవడబ్బ సొమ్మని పట్టదార్ పాస్ పుస్తకాలు, ఆస్తి పత్రాలపై జగన్ బొమ్మ వేస్తున్నారని, కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత జగన్ బొమ్మ ఉన్న ఆస్తి పత్రాలు ఏం చేసుకోవాలని అడిగారు. తమ పత్రాలపై జగన్మోహన్ రెడ్డి ఫోటో ఎందుకని ప్రజలు జగన్ భార్య భారతిరెడ్డిని నిలదీశారని తెలిపారు. భూ యాజమానుల ఆస్తులపై సీఎం పెత్తనం ఏంటన్నారు. ఈ చట్టం వల్ల ప్రజల ఎదుర్కోనున్న ఇక్కట్లు తెలిసే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను అధికారంలోకి వచ్చిన వెంటనే రద్దు చేస్తామని చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారన్నారు. ప్రజాకంఠకుడైన జగన్ జూన్ 4న గవర్నర్ కు రాజీనామా పత్రం సమర్పించడం, జూన్ 9న ఆంధ్రప్రదేశ్ మూడవ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తారని తెలిపారు. ఒక్క చాన్స్ అని అధికారంలోకి వచ్చిన జగన్ రాష్ట్ర ప్రజలు గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్నాడని అన్నారు. ఇలాంటి అరాచక ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రాకూడదని, వైసీపీని చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. .ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదని పవన్ కల్యాణ్ సీట్లు తగ్గించుకుని త్యాగం చేశారని చెప్పారు. హుదూద్ సమయంలో ముఖ్యమంత్రి హెూదాలో 10 రోజుల పాటు విశాఖలో ఉండి, సాధారణ పరిస్థితులు నెలకొన్న తర్వాతే బయలుదేరి వెళ్లారని ఆయన తెలిపారు. రాష్ట్రంలో వరదలు వస్తే జగన్ ముఖ్యమంత్రి హెూదాలో హెలికాప్టర్ లో పర్యటించారు తప్ప ఒక్క రైతుతో కూడా మాట్లాడలేదని విమర్శించారు. రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లినా సాయంత్రానికి తాడేపల్లి ప్యాలెస్ కు చేరుకోవాల్సిందేనని ఎద్దేవా చేశారు. మద్య నిషేధిస్తానని, ఏటా జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తానని ప్రజలను మోసం చేశారన్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పులిహోర పంపిణీ



ఐ ఎన్ బి టైమ్స్ గజ్వేల్ మే 08:గజ్వేల్ పట్టణంలోని అంగడిపేట హనుమాన్ దేవాలయం వద్ద వాసవి క్లబ్ అధ్యక్షతన జగ్గయ్య శేఖర్,ఆధ్వర్యంలో సుమారు 300 మందికి పులిహోర పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిద్ధి బిక్షపతి.నంగునూరు సత్యనారాయణ.పాల్గొన్నారు అనంతరం వాసవి క్లబ్ నెంబర్ కైలాస్ ప్రశాంత్ జన్మదిన సందర్భంగా శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాసవి క్లబ్ తరపున ప్రతిరోజు ప్రోగ్రాం చేస్తున్నారు రానున్న రోజుల్లో వాసవి క్లబ్ నెంబర్ వన్ స్థానంలో ఉంటుంది అన్నారు రానున్న రోజుల్లో గజ్వేల్ వాసవి క్లబ్ అవార్డు రావాలని కోరుకుంటున్నాను అన్నదాన మహాదానం అని,మానవసేవే మాధవసేవాని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సిద్ధి నవీన్. గంగిశెట్టి వెంకటేశం. కొమురవెల్లి సంపత్. జిల్లా ప్రశాంత్.కాపార్థి సంతోష్.దుంబ కుంట లక్ష్మణ్. గంగిశెట్టి ఉమేష్. కైలాస్ ప్రశాంత్. సత్యనారాయణ.నితేష్. సిద్దేశ్వర శంకర్.పేరల రాజు.లక్ష్మీ నరసయ్య.తడుపునూరి కాశీనాథ్ మరియు వీరితోపాటు వాసవి క్లబ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.


## గజ్వేల్ కు చేరుకున్న 100కిలోల భద్రాచల ముత్యాల తలంబ్రాలు

### ప్రత్యేక పూజలు నిర్వహించిన రామకోటి రామరాజు .లక్ష మంది భక్తులకు పంపినే సంస్థ లక్ష్యం



ఐ ఎన్ బి టైమ్స్ గజ్వేల్ మే 08:భద్రాచల దేవస్థానం వారు శ్రీరామకోటి భక్త సమాజానికి అందించిన 100కిలోల ముత్యాల తలంబ్రాలు బుధవారం నాడు గజ్వేల్ కు చేరుకున్నాయి.ఈ సందర్భంగా ముత్యాల తలంబ్రాలకు అద్దాల మందిరం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు. ముత్యాల తలంబ్రాలను రామకోటి రామరాజు దంపతులు ఇద్దరు భక్తులకు ఇవ్వనికి ప్యాకెట్లుగా తయారుచేశారు.అంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ, గ్రామానా రామకోటి సంస్థ నిర్వహించిన గోటి తలంబ్రాల కార్యక్రమంలో భక్తి శ్రద్దలతో లక్షల మంది భక్తులు పాల్గొన్నారు. వారందరికీ తిరిగి ముత్యాల తలంబ్రాలు అందించే భాద్యత రామకోటి సంస్థకు ఉందన్నారు. గత 25 సంవత్సరాల నుండి నేను చేస్తున్న సేవను గుర్తించి భద్రాచలం నిర్వహించే ప్రతి కార్యక్రమంలో పాల్గొనే అవకాశం ఇచ్చి మరో భక్త రామదాసుగా కీర్తించి సన్మానించడం జీవితంలో మర్చిపోలేనన్నారు.

## దేశంలోని తొలి ప్రయివేటు రైలు



ఐ ఎన్ బి టైమ్స్ డెస్క్ హైదరాబాద్ మే 08:కేరళలోని తిరువనంత పురం నుంచి గోవా వరకూ రాకపోకలు సాగించనుంది. ఎస్ఆర్ఎంపీఆర్ గ్లోబల్ రైల్వేస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఈ రైలు సర్వీసును నిర్వహిస్తుంది.భారత్ గౌరవ్ యాత్ర ప్రాజెక్టులో భాగంగా భారతీయ రైల్వే, ప్రిన్సి వరల్డ్ ట్రావెల్స్ ప్రైవేటు లిమిటెడ్ సంయుక్త సహ కారంతో ఈ సర్వీసును నిర్వహిస్తారు. తిరువనంతపురంలో మొదలయ్యే ఈ రైలు త్రివేంద్రం, కొల్లం, కొట్టాయం, ఎర్నాకులం, త్రిస్సూర్, కోజికోడ్, కన్నూర్, కాసర్గోడ్ మీదుగా గోవా చేరుకుటుంది.ఈ రైల్లో రెండు స్లీపర్ కోచ్లు, పదకొండు థర్డ్ క్లాస్ ఏసీ కోచ్లు, రెండు సెకెండ్ క్లాస్ ఏసీ కోచ్లు ఉంటాయి. ఈ రైల్లో ఒకేసారి 750 మంది ప్రయాణిం చొచ్చు.వైద్య నిపుణులతోపాటు మొత్తం 60 మంది సిబ్బంది అందుబాటులో ఉంటారు. భోజన వసతి, వైఫై, జీపీఎస్ ట్రాకింగ్ సిస్టమ్ వంటివి ఏర్పాటు చేశారు. ప్రముఖ పర్యాటక ప్రాంతాల సందర్శనకు అనువుగా టూర్ ప్యాకేజీలను రెడీ చేశారు...

## ఎన్నికల ప్రచారంలో అదీప్ రాజ్ సతీమణి శిరీష



ఐ ఎన్ బి టైమ్స్ విశాఖపట్నం మే 8 :విశాఖ జిల్లా పెందుర్తి నియోజకవర్గం కోటనారవ గ్రామములో వైసిపి అభ్యర్థి అధిప్ రాజ్ సతీమణి అన్నం రెడ్డి శిరీష ఎన్నికల ప్రచారం నిర్వహించారు..ప్రతి ఇంటికి ప్రచారానికి వెళ్తే మా ఇంట్లో సంక్షేమ పథకాలు అందుతున్నాయని మళ్ళీ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి చేస్తామని ప్రజలు తెలియజేస్తున్నారని ఆమె కొనియాడారు...నా భర్తను మళ్లీ గెలిపిస్తే ఈ గ్రామంలో కొన్ని పెండింగ్ లో ఉన్న దీర్ఘకాలికంగా సమస్యలు ఆయన తీర్చుతారని ఆశా భావం వ్యక్తం చేశారు.. ప్రతి కాలనీలో అశేష స్పందన లభిస్తుందని, తమ భర్త గెలుపు మళ్ళీ ఖాయమని ఆమె ధీమా వ్యక్తం చేశారు..ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు

## ప్రశాంతమైన ఎన్నికల నిర్వహణకు పోలీస్ శాఖ సిద్ధం:ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్




ఐ ఎన్ బి టైమ్స్ మహబూబాబాద్ మే 08:మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ జిల్లా పోలీస్ అధికారులతో మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ కాన్ఫరెన్స్ హాల్ లో సమావేశం అయ్యారు.ఈ సమావేశం లో జిల్లా పోలీస్ యంత్రాంగం నిర్వహించవలసిన విధులు, బాధ్యతలు గురించి సమీక్షా నిర్వహించడం జరిగింది. ఎన్నికలకు ముందు 72 గంటల నుండి చేయవలసిన కాసరత్తుల గురించి అధికారులకు వివరించారు.ఎన్నికల ప్రక్రియ మొదలయినా సమయం నుండి బాలట్ బాక్సులు సంరక్షణ, కౌంటింగ్ , ఫలితల వెల్లడి వరకు పోలీస్ అధికారులు సిబ్బంది అప్రమత్తం గా ఉండాలని జిల్లా ఎస్పీ అన్నారు.సమస్యాత్మక ప్రాంతాల్లో పోలింగ్ నిర్వహణకు ఆటంకాలు లేకుండా ఉండేలా పోలీసు సిబ్బందిని నియమించాలని అన్నారు.. ఓటింగ్ కు అవసరమయ్యే సామాగ్రి పోలింగ్ కేంద్రాలకు చేర్చేలా బందోబస్తు చేపట్టలన్నారు . పోలింగ్ తో పాటు ఈవీఎంల భద్రత, ఓట్ల లెక్కింపు రోజున కట్టుదిట్టమైన భద్రత కల్పించేలా పోలీస్ శాఖ కార్యాచరణ గురించి వివరించారు. జరగనున్న పోలింగ్ నేపథ్యంలో సమస్యాత్మక గ్రామాలను పోలీస్ శాఖ గుర్తించింది గతంలో ఎన్నికల సందర్భంగా జరిగిన గొడవల దృష్ట్యా వీటిని ఎంపిక చేశారు. ఆయా కేంద్రాల పై పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని అన్నారు. రౌడీలు పాత నేరస్తులు గొడవలకు పాల్పడే వారిని గుర్తించి కౌన్సిలింగ్ ఇచ్చి . తహీశీల్దారుల ఎదుట వారిని బైండోవర్ చేయాలాన్నారు.. నిత్యం వారి కదలికల పై దృష్టి సారించాలని అన్నారు.. స్థానిక సీఐలు, ఎస్సైలు గ్రామాలలో ప్రజలతో సమావేశాలు ఏర్పాటు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు.జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా స్థానిక పోలీసుల సహకారంతో కేంద్ర బలగాలు విధులు నిర్వహిస్తారు. ఇప్పటికే చేరుకున్న కేంద్ర బలగాలకు తోడు సర్కిల్ కేంద్రాల పరిధిలోకి అదనపు బలగాలతో ఎన్నికలు నీవహించాలని అన్నారు.. ఎన్నికల నేపథ్యంలో పోలీస్ శాఖ పూర్తిగా అప్రమత్తంగా ఉంది అని అన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య, ట్రైనీ ఐ పి ఎస్ పండరి చేతన్, మహబూబాబాద్ డిఎస్పీ ఎన్.తిరుపతి రావు, ఏ.ఆర్ డిఎస్పీ విజయ్ ప్రతాప్, సీఐలు, ఎస్. ఐ లు, అధికారులు పాల్గొన్నారు.

## ఎక్స్పెండించర్ సెన్సిటివ్ జోన్లు, స్లమ్ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి

### ఓటర్ల ఫిర్యాదులకు వెంటనే స్పందించి, పరిష్కరించాలి.ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు అప్రమత్తంగా ఉండాలి: ఎన్నికల రిటర్నింగ్ అధికారి కలెక్టర్ వి.పి గౌతమ్ .




ఐ ఎన్ బి టైమ్స్ ఖమ్మం, మే 08: ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు అప్రమత్తంగా పనిచేయాలని ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎన్నికల వ్యయ పరిశీలకులు అరుణ్ ప్రసాత్ కృష్ణసామి, శంకర నంద్ మిశ్రా లతో కలిసి ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలతో రిటర్నింగ్ అధికారి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోలింగ్ ప్రక్రియకు దగ్గర్లో ఉన్నట్లు, స్వేచ్ఛ, న్యాయబద్ద ఎన్నికల నిర్వహణకు కృషి చేయాలన్నారు. పోలింగ్ కు ముందు సైలెన్స్ పీరియడ్ లో నిరంతరం అప్రమత్తంగా వుంటూ, పటిష్ట నిఘా పెట్టాలన్నారు. సీజర్స్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఎన్నికల్లో ప్రతిఒక్కరు సమానమని, ప్రతిఒక్కరికి సమాన అవకాశం ఇవ్వాలని ఆయన తెలిపారు. ఫంక్షన్ హాళ్లు, గోడౌన్ల తనిఖీలు చేపట్టాలన్నారు. ఎస్ఎస్టి చెక్ పోస్టుల పర్యవేక్షణ చేయాలన్నారు. జనసమ్మర్దం ఉన్న అవాసాల్లో, వీధుల్లో, గల్లీల్లో తిరుగుతూ నిఘా పెట్టాలన్నారు. వాహనాలకు అమర్చిన పబ్లిక్ అడ్రస్ సిస్టం ద్వారా ప్రజల్లో ఎన్నికల పట్ల అవగాహన కల్పించాలన్నారు. పోలింగ్ రోజున ఫ్లయింగ్ స్క్వాడ్ పాత్ర ఎంతో కీలకమని, వారి పరిధిలోని పోలింగ్ కేంద్రాల వద్ద పహారా చేయాలని ఆయన అన్నారు. పోలింగ్ టర్నోవర్ తక్కువ ఉన్న పోలింగ్ కేంద్రాల పరిధిలో పర్యటించి, సమస్యలు ఉంటే వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు. ఓటర్లను భయభ్రాంతులకు గురిచేయడం, ప్రలోభపెట్టడం చేస్తే, క్విక్ రెస్పాన్స్ టీమ్ కి సమాచారం ఇచ్చి, వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. రైల్వే స్టేషన్లలో తనిఖీలు చేపట్టాలని, గూడ్స్ సెక్షన్ లోను తనిఖీలు చేయాలని ఆయన అన్నారు. ఫంక్షన్ హాళ్ళల్లో శుభ కార్యాలు, ఇతర ఫంక్షన్లు కాక, కుల సంఘాల సమావేశాలు, ఫెక్ ఫంక్షన్లు దృష్టికి వస్తే సదరు ఫంక్షన్ హాల్ యజమాని, ఫంక్షన్ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని అన్నారు.వ్యయ పరిశీలకులు అరుణ్ ప్రసాత్ కృష్ణసామి మాట్లాడుతూ, ఓటర్ల ఫిర్యాదులకు వెంటనే స్పందించి, పరిష్కరించాలని, ఫిర్యాదు పరిష్కారం అవుతుందనే నమ్మకం ఓటర్లలో కల్పించాలని అన్నారు. సున్నిత ప్రాంతాలను గుర్తించి, ఆ ప్రాంతాల సందర్శన చేస్తూ ఉండాలన్నారు. ప్రచార వాహన అనుమతులు తనిఖీ చేయాలన్నారు. వైన్స్, బార్ లపై దృష్టి పెట్టాలన్నారు. పోలింగ్ కేంద్రాల సందర్శనలు పెంచాలన్నారు.వ్యయ పరిశీలకులు శంకర నంద్ మిశ్రా మాట్లాడుతూ, ఎక్స్పెండించర్ సెన్సిటివ్ జోన్లు, స్లమ్ ప్రాంతాలు గుర్తించి, వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఎన్నికల్లో డబ్బు, మద్యం, ప్రలోభాల నియంత్రణ కై చర్యలు తీసుకోవాలని అన్నారు.సి-విజిల్ యాప్ ఫిర్యాదులపై ఈ సందర్భంగా ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలతో సమీక్షించారు.ఈ సమావేశంలో కంట్రోల్ రూమ్ నోడల్ అధికారి, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి ఏ. శ్రీనివాస్, వ్యయ నోడల్ అధికారి, జిల్లా సహకార అధికారి మురళీధర్ రావు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మళ్లీ గెలిస్తే పార్లమెంట్ లో గర్జిస్తా

- కేసీఆర్ రుణం తీర్చుకునే సమయమిదే
- నిజానికి - అబద్దానికి మధ్య పోరులో నాదే విజయం
- రైతు బిడ్డ గెలుపు బాధ్యత అందరిది
- నా గెలుపుతోనే మళ్లీ జిల్లా కళకళ
- కాంగ్రెస్ కు కర్ర కాల్చి వాత పెట్టడం ఖాయం
- కరోన లో ఎంతో సేవ చేసి భరోసా ఇచ్చా
- కేసీఆర్ కావాలా? .. కరవు కారక కాంగ్రెస్ కావాలా?

### కల్లూరు, సత్తుపల్లి, పెనుబల్లి బూత్, ఆత్మీయ సమావేశాల్లో ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు, సండ్ర వెంకట వీరయ్య, వద్దిరాజు రవిచంద్ర



ఐ ఎన్ బి టైమ్స్ సత్తుపల్లి మే 08:ఎంతో అభివృద్ధి చేసిన కేసీఆర్ రుణం తీర్చుకోవాలంటే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థినైన తనను అత్యధిక మెజార్టీతో గెలిపించి మద్దతుగా నిలవాలని ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు అన్నారు. సత్తుపల్లి, కల్లూరు, పెనుబల్లి, బోనకల్, నాగులవంచ తదితర ప్రాంతాల్లో బుధవారం జరిగిన బూత్, ఆత్మీయ సమావేశాల్లో నామ మాట్లాడారు. ప్రజలు మార్పు కోరుకుంటున్నారని,నిశ్శబ్ద విప్లవాన్ని ప్రజలు ఛేదించడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ప్రతి క్షణం ఈ జిల్లా ప్రజల బాగు కోసం పరితపించే రైతు బిడ్డను గెలిపించే బాధ్యతను ప్రతి ఒక్కరూ తీసుకోవాలని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా మళ్లీ అన్నింటా పచ్చగా కళకళ లాడాలంటే తాను గెలవాలన్నారు. నిజానికి - అబద్దానికి మధ్య జరుగుతున్న ఈ పోరాటంలో విజయం తనదేనని అన్నారు. తాను గెలిస్తే కాంగ్రెస్ హామీల అమలుకు కొట్లాడతానని అన్నారు.రెండు సార్లు పార్లమెంట్ సభ్యునిగా ఎంతో అభివృద్ధి చేశానని తెలిపారు. మళ్లీ గెలిపిస్తే ఖమ్మం జిల్లా ప్రజల గొంతుకనై పార్లమెంట్ లో ఖమ్మం గడ్డ కోసం పోరాడతానని చెప్పారు.కరోన సమయంలో ప్రాణాలు లెక్క చేయకుండా ప్రజలకెంతో సేవ చేశానని, కరోన బాధిత కుటుంబాల ఇళ్లకు వెళ్లి, వారిని కలిసి బతుకు భరోసా ఇవ్వడమే కాకుండా 5 జిల్లాల్లో పెద్ద ఎత్తున శానిటైజర్, మాస్కులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. పెద్ద ఎత్తున భోజనాలు పెట్టి, పేదలను అదుకున్నామని చెప్పారు.తెలంగాణపై కుట్రలను తిప్పికొట్టాలంటే పార్లమెంట్ లో బీఆర్ఎస్ ఎంపీలుండాలని అన్నారు. ఓటు అనే ఆయుధంతో కాంగ్రెస్, బీజేపీకి తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. ఎవరికి ఓటు వేస్తే ప్రయోజనం ఉంటుందో ఆలోచించి నిర్ణయం తీసుకోవాలన్నారు. రంగుల సినిమా చూపించి, అధికా రంలోకి వచ్చిన ఈ 5 నెలల్లో కాంగ్రెస్ గురించి పూర్తిగా ప్రజలకు అర్థమైందన్నారు. అందుకే ఎన్నికల్లో ఆ పార్టీకి కర్రు కాల్చి వాత పెట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. రైతుల పరిస్థితి చూస్తే గుండె తరుక్కుపోతుందని అన్నారు. ఇంత వరకు రైతు బంధు పూర్తిగా పడలేదని అన్నారు. దండగ అన్న వ్యవసాయాన్ని పండుగ జేసిన ఘనత కేసీఆర్ ది అన్నారు. కేసీఆర్ కావాలో ....కరవు తెచ్చిన కాంగ్రెస్ కావాలో తేల్చుకోవాలని పేర్కొన్నారు. ఈ ఎన్నికలు జిల్లా భవిష్యత్ ను, ప్రజల తలరాతను మార్చే ఎన్నికలని అన్నారు. అరచేతిలో వైకుంఠం చూపించి, ప్రజల్ని మోసం చేసిన కాంగ్రెస్ ను ఎక్కడపడితే అక్కడ నిలదీయాలన్నారు. తెలంగాణా , జిల్లా ప్రయోజనాలు నెరవేరాల%శీ%టే తాను పార్లమెంట్ లో ఉండాలన్నారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, జెట్పీ చైర్మన్ లింగాల కమలరాజ్, ఆయా మండలాల నాయకులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగాన్ని,ప్రజాస్వామ్యాన్ని ప్రమాదంలో పడెసిన మోడిని ఓడించాలి:మజీ ఐఏఏస్ ఆకునూరి మురళి

ఐ ఎన్ బి టైమ్స్ గజ్వేల్ మే 08:భారత రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని ప్రమాదంలో పడెసి ప్రజా సంక్షేమాన్ని, సుస్థిర అభివృద్ధి ని గాలికి వదిలి అధికారం కొరకు విద్వేషాలు రెచ్చగొడుతూ,సమాజాన్ని విచ్చిన్నం చేసే ప్రయత్నాలు చేస్తున్న మోడిని గద్దె దించుదామని, కమలం గుర్తు కు ఈ సారి ఓటు వేయవద్దని ఓటర్ల చైతన్య బస్సు యాత్రలో మాజీ ఐఏఎస్ అధికారి,జాగో తెలంగాణ కన్వీనర్ ఆకునూరి మురళి పిలుపు నిచ్చారు.గత పదేళ్ళు గా అభివృద్ధి ని విస్మరించి ప్రజల మధ్యన విద్వేషాలను రెచ్చగొడుతున్న మోడిని ఈ ఎన్నికలలో గద్దెదించాలని జాగో తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ మాజీ ఐఏఎస్ ఆకునూరి మురళి పిలుపునిచ్చారు.జాగో తెలంగాణా,టిడిఎస్ ఏఫ్ అధ్వర్యంలో సాగుతున్న ఓటర్ల చైతన్య బస్సు యాత్ర బుధవారంనాడు 8 వరోజు గజ్వేల్ ఇందిర పార్క సెంటర్ లో సమావేశం




నిర్వహించారు.ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ రాజ్యాంగాన్ని మారుస్తామని,రిజర్వేషన్ లను ఎత్తివెస్తామని పదే పదే ప్రకటిస్తున్న మోడికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. తెలంగాణ రాష్ట్రం నుండి పన్నుల రూపంలో 12 లక్షల కోట్ల ను వసూలు చేసి రాష్ట్రానికి నిధలు ఖర్చు చేయలేదన్నారు. కార్పొరేట్ల అప్పులను రద్దు చెయ్యడం ద్వారా 16 లక్షల కోట్ల ను అదాని,అంబానీ లాంటి కంపెనీలకు దొచిపెట్టరన్నారు.రాజ్యాంగాన్ని మార్చి రిజర్వేషన్ లను ఎత్తివేసెందుకు కుట్ర చెస్తున్న మోడిని ఒడించాలన్నారు. ప్రజాస్వామ్యం ప్రమాదకరంగా మారి దేవుళ్ళ పేరుతో ఓట్లను అడగటం సిగ్గు చేటన్నారు.సంవత్సారానికి రెండు కొట్ల ఉద్యోగాలను ఇస్తానని,నల్ల ధనాన్ని స్వాధీనం చేసుకొని పెదలకు పంచుతానన్న మోడి హమి ని మరిచరన్నారు. బిసిల జనణన చెపట్టడం లేదన్నారు.సంపద ఈ బస్సు యాత్రలో ప్రొపెసర్ లు కె.లక్ష్మినారయణ,పద్మజాషా, ప్రొపెసర్ జానయ్య,డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన,జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు,యూత్ లిడర్ పులి నవిన్ కుమార్,గొవర్ధన్ రాయ్,రామ్ చందర్,శ్రీకాంత్,ఎల్లన్న తదితరులు పాల్గొన్నారు.

LNB టైమ్స్

గురువారం 09 మే 2024

## పశ్చిమంలో వైఎస్ఆర్సిపి విస్తృత ప్రచారం



ఐ ఎన్ బి టైమ్స్ విశాఖపట్నం మే 08:92 వ వార్డు నరసింహ నగర్ లో వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు బెహరా భాస్కర రావు ఆధ్వర్యంలో 10, 11, 15, 16 బూత్ లకు సంబంధించి ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో మద్దతు తెలిపి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనను, విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝూన్సీ ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యురాలు మరియు వైఎస్ఆర్సిపి రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు వరుదు కళ్యాణి పశ్చిమ నియోజకవర్గం పరిశీలకులు పేడాడ రమణి కుమారి , మాజీ కార్పొరేటర్ గల్లా శ్రీనివాస్, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గునిశెట్టి శ్రీనివాసరావు, 92వ అధ్యక్షులు గొర్లె అప్పలస్వామి నాయుడు, ఓరుపల్లి విజయ, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, వివిధ అనుబంధ సంస్థల మహిళలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## మళ్ళీ వాసుపల్లినే ఎమ్మెల్యేగా రావాలి రాజస్థానీ మర్చంట్స్ అసోసియేషన్ ప్రతినిధులు



ఐ ఎన్ బి టైమ్స్ విశాఖపట్నం మే 08:దక్షిణంలో నిరంతర ప్రజా సేవకుడు అందరివాడు దక్షణ ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్ కుమార్ అని రాజస్థానీ మర్చంట్స్ అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. గీత్ సంఘీత్ దియేటర్ వద్ద పో హెూటల్లో బుధవారం సాయంత్రం వాసుపల్లి కి సంఘీభావంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు వాసుపల్లి చేసిన సేవలు కొనియాడుతూ శాలువాలతో పూలమాలలు వేసి సత్కరించారు. హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా దక్షిణ నియోజకవర్గంలో మూడోసారి కూడా గెలిచేది వాసుపల్లి గణేష్ కుమార్ అనీ స్పష్టం చేశారు. అనంతరం వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ రాజస్థానీ ఓటింగ్ అంతా వాసుపల్లి గణేష్ కుమార్ అంటే ఎంతో ఆప్యాయత చూపిస్తూ తనతోనే ఉంటారని ఆనందం వ్యక్తం చేశారు. రాజస్థానీ సమస్యలకు ఎప్పుడు అండగా ఉండేవాడినని ఇకపై కూడా ఉంటానని తెలిపారు. కార్యక్రమంలో రాజస్థానీ అసోసియేషన్ పెద్దలు శంకర్ లాల్ శర్మ, మనోజ్ దుగ్గడ్, నిరంజన్ సుమని, తదితరులు ఉన్నారు.

## 96 97 వార్డులలో వైసిపి ముమ్మర ప్రచారం



ఎన్ బి టైమ్స్ విశాఖపట్నం మే 08:పెందుర్తి నియోజకవర్గం పెందుర్తి మండలం జీవీఎంసీ పరిధి 96 97 వార్డులలో వైఎస్ఆర్ సిపి పార్టీ బుధవారం ఎన్నికల ప్రచారం ఊపు అందుకుంది. పెందుర్తి పాత ఊరు, పులగాలి పాలెం నల్ల క్వారీ బీసీ కాలనీ దుర్గా నగర్ ప్రశాంత్ నగర్ ప్రకాష్ నగర్ పెందుర్తి కాలేజ్ చిన్నమూసిడివాడ ప్రాంతాలలో ఎమ్మెల్యే అదీప్ రాజు విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గడిచిన గత ఐదు సంవత్సరాలుగా జగనన్న ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమాలను గుర్తుపెట్టుకునే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. వలస వచ్చిన నాయకులకు ఓటు వేసి గెలిపిస్తే మన పరిస్థితి అధోగతి అని మనల్ని మోసం చేసి వేరే ప్రాంతానికి వెళ్లిపోతారని ప్రతి ఒక్కరూ ఈ విషయాన్ని గుర్తు పెట్టుకొని స్థానికుడిని అయిన తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో అత్యధిక సంఖ్యలో అభిమానులు కార్యకర్తలు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## జోన్ 3 లో నేడు త్రాగునీటి సరఫరాకు అంతరాయం.



ఐ ఎన్ బి టైమ్స్ విశాఖపట్నం, మే 8 :మహా విశాపట్నం నగరపాలక సంస్థ జోన్ 3 పరిధిలో గల మంచినీటి సరఫరాచేయు ప్రధాన పైపులైన్ మరమ్మతులకు గురైనందున .., 9వ తేదీన జోన్ 3లో గల పలు వార్డులకు నీటి సరఫరాలో అంతరాయం కలుగుతుందని, ఆ యా వార్డు ప్రజలు సహకరించవలసిందిగా జివిఎంసి కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ బుధవారం పత్రికా ప్రకటన ద్వారా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మహా విశాఖ నగర పాలక సంస్థ జోన్-3 పరిధిలో గల శ్రీనగర్ వెజిటేబుల్ మార్కెట్ వద్ద టి.ఎస్.ఆర్ నుంచి బ్లాక్-6 ,7 రిజర్వాయర్ కు మంచి నీటి సరఫరా చేయు 60ఎమ్ ఎమ్ డి ఐఎ జి.ఆర్.పి పంపింగ్ ప్రధాన పైప్ లైను మరమత్తులకు గురైనందున బుధవారం మరమత్తులు జరుగుచున్నందున జోన్ 3 లో గురువారం నాడు ఈ దిగువ తెలిపిన ప్రాంతములకు మంచి నీటి సరఫరాలో అంతరాయము కలుగునని, సంబంధిత మరమ్మతులను పూర్తి చేయుటకు జీవీఎంసీ మంచినీటి సరఫరా విభాగం యుద్ధ ప్రాతిపదికన చర్యలను చేపట్టిందని కమిషనర్ తెలిపారు. గురువారం మంచినీటి సరఫరాలో అంతరాయం కలుగు వార్డులు, ప్రాంతాలు. వార్డ్ నెం 16p - కే.ఆర్.యం కాలని, శివాలయం.వార్డ్ నెం 22P న్యూ రేసపువానిపాలెం, పిఠాపురం కాలనీ, పిఠాపురం ఉడా క్వార్టర్స్, పితలవానిపాలెం, శివాజీపాలెం.వార్డ్ నెం 23p -మద్దిలపాలెం, ఆటో మొబైల్ రోడ్, కృష్ణ కాలేజీ రోడ్, మద్దిలపాలెం ఆర్.టి.సి డిపో రోడ్, గాయత్రి స్కూల్ రోడ్, పెద్ద నుయ్యి ఏరియా.వార్డ్ నెం 24p -చేతన్యనగర్ ఏరియా మొదలగునవి.కావున, ప్రజల త్రాగునీటికి అసౌకర్యము కలగకుండా ప్రత్యామ్నాయంగా జీవీఎంసీ నీటి సరఫరా విభాగం టాంకర్లు ద్వారా మంచినీటిని సంబంధిత ప్రాంతాలకు సరఫరా చేయునని, పైన తెలిపిన ప్రాంతాలలో నగర ప్రజలు నీటి సరఫరా లో కలుగు అసౌకర్యానికి సహకరించవలసినదిగా కమీషనరు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## పేరుకే దత్తత గ్రామాలు అభివృద్ధి చేయని పరాశక్తి సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం



ఐ ఎన్ బి టైమ్స్ రెంటచింతల మే 08: రెంటచింతల మండలంలోని జెట్టిపాలెం-సత్రశాల గ్రామాలకు వెళ్లే రోడ్డు గుంతల మయం గా ఉందని గ్రామాలు బాగుపడతాయని ఎన్నో ఆశలు పెట్టుకొని తమ పొలాలను ఫ్యాక్టరీ వారికి అతి తక్కువ ధరకే ఇవ్వడం జరిగిందని ఫ్యాక్టరీ నిర్మాణం అనంతరం కొన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినప్పటికీ గడిచే కొద్దీ దత్తత గ్రామాలను అభివృద్ధిని గాలికి వదిలేసి పట్టి పట్టనట్లు పరాశక్తి సిమెంట్ పరిశ్రమ యాజమాన్యం చోద్యం చూస్తున్నారని గ్రామస్తులు వాపోయారు. నిత్యం ఫ్యాక్టరీ కి వెళ్లే వాహనాలు,పొలం పనులకు వెళ్లే వాహనాలు ఎప్పుడు రోడ్డు పై తిరుగుతూనే ఉంటాయి. రోడ్డు మరమ్మత్తు కు గురై ఏళ్ళు గడుస్తున్నా కూడా యాజమాన్యం చూస్తున్నారు కానీ అభివృద్ధికి మాత్రం నోచుకోవడం లేదు.అకాల వర్షాలకు రోడ్లు గోతులమయంగా మారాయి.రాకపోకలు సాగించేందుకు నానాపాట్లు పడుతున్నామని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. నరకానికి నకళ్లుగా మారిన రోడ్లపై రాకపోకలు సాగించాలంటే భయంగా ఉంటుందని వాపోతున్నారు. పలుచోట్ల గోతుల్లో నీరు నిల్వ ఉండిపోవడంతో వాహనదారులు ఏ మాత్రం ఏమరుపాటుగా ఉన్నా ప్రమాదాల బారిన పడే పరిస్థితి ఉందని వాహనచోదకులు చెబుతున్నారు.రోడ్డు మార్గం సరిగా లేకపోవడంతో పలు సందర్భాలలో ప్రమాదాలు చోటుచేసుకున్న సంఘటనలు లేకపోలేదు.రోడ్లు సరిగలేకపోవడం తో పరిస్థితులను రానురాను ఊహించలేని పరిస్థితి. ఇకనైనా పరాశక్తి సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం మరమ్మత్తులు చేస్తుందో లేదో వేచి చూడాల్సిందే.

